స్వచ్ఛమైన పాలన అందిస్తా

అభివృద్ధి చేయాలన్న సంకల్పం **ఆయనది.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్** రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని **ఆయన అడు** గుజాడల్లో నడుస్తూ ప్రజల**కు ఓ నమ్మ** కంగా నిలిచారు. ఆయన**కు చెప్పుకుం** టే ఎటువంటి కష్టమైనా **తీరుస్తారన్న** విశ్వాసం ప్రజల్లో బలపడి**ంది. వివిధ** కారణాలతో పెన్షన్లు రాక**పోయినా** బాధితులకు నేనున్నానం**టూ సొంత** నిధులతో సుమారు 250 **మందికి** క్రమం తప్పకుండా నగదు **అందజేస్తు** న్నారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా 19 నెలల కాలంలో రూ.225 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని నంబర్–1గా తీర్చిదిద్దుతానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తాను చేపట్టబోయే విజన్‌ను వివరించారు.

– గోపాలపట్నం

- నియోజకవర్గాన్ని నంబర్–1 చేస్తా
- రూ.225 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- అభివృద్ధిపై ఓ విజన్ ఉంది
- వార్డుల స్వరూపం మారుస్తా
- మాటకు కట్టుబడే వ్యక్తిని
- మాట ఇస్తే నిలుపుకొనే తత్వం నాది
- సాక్షి ఇంటర్వ్యూలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్



సాక్షి ఇంటర్వ్యూ

ఎన్నికల ప్రచారం ఎలా సాగింది?

నేనుచేసిన సేవలకు ప్రజలనుంచి మంచి స్పందన వస్తోంది. అలాగే జగనన్న దృష్టికి చాలా సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించా..దీంతో నియోజకవర్గంలో అనతికాలంలోనే మంచి గుర్తింపు వచ్చింది. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మంచి ఆలోచన..ప్రజలతో మమేకమయ్యేందుకు ఎంతో దోహదపడింది. దాదాపు నియోజకవర్గంలో ఓటర్లందర్నీ కలిసే అవకాశం కలిగింది. వారి సమస్యలు తెలుసుకున్నాం..చాలా వరకు పరిష్కరించాం. ప్రస్తుతం ఎక్కడికెళ్లినా ప్రజలు సొంత బిడ్డలా ఆహ్వానిస్తున్నారు. ప్రచారం మొత్తం ఓ పండగ వాతావరణంలో సాగింది.

19 నెలల్లోనే మీరనుకున్న లక్ష్యం చేరుకున్నారా?

జవాబు : వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్తగా 19 నెలల క్రితం పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. 19 నెలలు అంటే చాలా తక్కువ సమయం..అయితే మొదటి రోజు నుంచే నేను జనంలో ఉన్నా..ప్రతి రోజూ ఏదో ఒక వార్డులో పర్యటిస్తూనే ఉన్నా..వీలైంతవరకు ఎక్కువ మంది ప్రజలను కలవాలని అప్పుడే నిర్ణయించుకున్నా..అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం తక్షణం స్పందించి ప్రతిపాదించిన పనులన్నింటికీ నిధులు మంజూరు చేసింది. దీంతో తక్కువ సమయంలోనే అందరికీ చేరువయ్యాను.

మీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి వివరిస్తారా?

నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో యూపీహెచ్‌సీలు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు వైద్యం చేరువ చేశాం. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ఏడీ ఫ్లై ఓవర్ పనులను రూ.150కోట్లతో పూర్తి చేశాం. రూ.కోట్లతో కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణంలో ఉంది. నాడు నేడులో పాఠశాలల రూపురేఖలు మార్చాం. కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాం. పార్కులు నిర్మించాం. రహదారులు, డ్రైనేజీలు, కొండవాలు ప్రాంతాల అభివృద్ధి ఇలా కోట్లాది రూపాయలతో చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా కనిపిస్తోంది.

నియోజకవర్గంపై పట్టు సాధించారా?

వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో సుమారు 100 సార్లు పైగా పర్యటించాను. ప్రతి వార్డును 20–25 సార్లు సందర్శించా. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి పేరు తెలుసు, ప్రతి ఒక్కరి సాధకబాధకాలు తెలుసు. సీఎం జగన్ చెప్పినట్టుగా నా వలన మంచి జరిగితేనే ఓటు వేయాలని నేను కూడా ప్రచారంలో ఓటర్లను కోరాను. ప్రతి గ్రామానికి తాగు నీరు, సీసీరోడ్లు, బీటీరోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, ఇళ్ల పట్టాలు ఇప్పించాను. పెన్షనర్లు, మహిళల సమస్యలు పరిష్కరించాను.ఎంత అభివృద్ధి చేయవచ్చో చేసి చూపించాను. అవే నా విజయానికి కారణాలు కాబోతున్నాయి.

నిరుద్యోగ సమస్యపై మీ కార్యాచరణ ఏంటి?

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించా. ఇప్పటికే సొంత నిధులతో మెగా జాబ్ మేళాను నిర్వహించా. 75 కంపెనీలతో సమన్వయంతో నిర్వహించిన జాబ్ మేళాలో 7000 మంది హాజరయ్యారు. 1200 మంది సెలక్ట్ అయ్యారు. ఉద్యోగాల్లో 850 మంది చేరారు. ఈ జాబ్‌మేళాలో చాలా మంది కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంవల్ల అర్హత కోల్పోయరని గుర్తించడంతో ఉచిత ఇంగ్లీస్ కోచింగ్‌ను నిర్వస్తున్నాం.

దీర్ఘకాలిక సమస్యలు గుర్తించారా?


ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయి. వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా. పద్మనాభనగర్, కంపరపాలెం, మేహాద్రి గెడ్డ కాలనీల్లో మేహాద్రి గెడ్డ నిర్వాసితుల ఇళ్ల సమస్య ఉంది. దీనిపై సమన్వయకర్తగా ఉన్నప్పుడే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లా..ఇక్కడి వారికి పట్టాలు ఇచ్చినా వాటిపై ఎటువంటి హక్కులు కల్పించలేదు. రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేదు. దీంతో వారి అవసరాలకు అమ్మకునేందుకు, తనఖా పెట్టుకునేందుకు అవకాశం లేకుండా ఉంది. దీన్ని ఒక కొలిక్కి తీసుకు వస్తాను. అలాగే దుర్గాపురం వాసులకు ఇళ్ల పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వారి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తా..

అటు విశాఖ డెయిరీ- ఇటు రాజకీయ రంగం ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారు?

విశాఖ డెయిరీ కొన్న లక్షల మంది నమ్మకం. తన తండ్రి ఆదారి తులసీరావు మానసపుత్రిక. ఎన్నో విలువలతో డెయిరీ ప్రజలకు చేరువ చేశారు. ఇప్పుడు ఆ బాధ్యత నేను తీసుకున్నా..సేవ చేసే గుణం నాన్ననుంచే వచ్చింది. ఆయనకూడా అటు డెయిరీ..ఇటు రాజకీయం రంగంలో రాణించారు. బహుశా అదే వారసత్వం నాకూ అలవడింది.

గెలుపుపై మీకున్న నమ్మకం ఏంటి?

తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను. రాజకీయ కుటుంబం కావడంతో ప్రజలకు సేవ చేయాలన్న తపన అలవడింది. నియోజకవర్గ సమన్వయకర్తగా 19 నెలలో సుమారు రూ.225 కోట్లతో అభివృద్ధి చేశా..సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి. నిత్యం అందుబాటులో ఉండడం.. సేవాకార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారు. ఈ సారి పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం.



నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం?

మంచి చేస్తేనే ఓటు వేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. ప్రపంచ చరిత్రలో ఇలా అడిగి ఉండరు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేశామన్న నమ్మకం ఉండబట్టే ఆయన అంత ధైర్యం ప్రజల ముందుకు వచ్చారు. అదే బాటలో మేమూ ముందుకువెళుతున్నాం. ఇక్కడ టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ప్రజలకు చేసిందేమీ లేదు. ఆయనపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి ఉంది. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపిస్తే..వారిని కరోనా వంటి కష్ట సమయంలో కూడా పట్టించుకోలేదు. నాయకుడు ఎవరైనా సరే పేదలకు సేవ చేయాలి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి. అటువంటి వ్యక్తినే ప్రజలు ఎన్నుకోవాలి. అప్పుడే ఓటుకు విలువ ఉంటుంది.

ప్రచారంలో ఏ అంశాలు ప్రస్తావించి ఓటడిగారు?

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో రూ.225 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రతీ వార్డులో సుమారు రూ.25 కోట్ల సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాయి. వేలాది మందికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందించాం. టిడ్కో ఇళ్లు అందజేసి పశ్చిమ ప్రజల సొంతింటి కలను నిజం చేశాం. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు ఆదారి తులసీరావు ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు మేలు జరిగేలా సేవా కార్యక్రమాలు చేపట్టాం. పలువురి పేదలకు సొంతంగా ఇళ్లు నిర్మింపజేశాం. సాంకేతిక సమస్యల వల్ల పింఛన్ రాని వారికి ప్రతి నెలా సొంత నిధులతో పింఛన్ అందించాం. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేశాను. 'పశ్చిమ'ను రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం..ఇవే అంశాలు ప్రచారం చేశా.

ఆనంద్‌ను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న కార్పొరేటర్ లావణ్య

మల్కాపురం : జీవీఎంసీ 58వ వార్డు గుల్లలపాలెంలో శుక్రవారం కార్పొరేటర్ గులిగిందల లావణ్య విస్తృత ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు గులిగిందల కృష్ణ, పెద్దాడ వెంకటరమణ, వర్మ, రామారావు, గోవింద్, శివాజీ,బాబ్జి, బ్రహ్మజీ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు



కరాస జీవీఎంసీ స్కూల్లో అమర్చుతున్న సీసీ కెమెరాలు

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ ఎప్పటికప్పుడు తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. నియోజవకర్గంలో ఉన్న 222 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు.ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చేదివ్యాంగులకు ఎటువంటి అసౌకర్యంలేకుండా ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. చక్రాల బండిపై వారు నేరుగా కేంద్రాల్లోకి వెళ్లేందుకు వీలుగా వీటిని తీర్చిదిద్దుతున్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం



ప్రదర్శనలో పాల్గొన్న శ్రీధర్, అల్లా కృష్ణ

విశాఖ విద్య: విశాఖపశ్చిమలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్,విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆదారి ఆనంద్ కుమార్, బొత్స ఝూన్సీ విజయం కోరుతూ ప్రచారం చేశారు. కరాస నుంచి ప్రారంభమైన ప్రదర్శన గౌరీ నగర్, మీదుగా శాంతి నగర్ వరకు కొనసాగింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆదారి ఆనంద్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జి.రామకృష్ణ, శ్రీదేవి వర్మ, జియ్యాని విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మేలు చేసిన జగన్

- వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

సింథియా: రాష్ట్రంలో అన్ని వర్గాలను అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. శుక్రవారం సాయంత్రం డాక్‌యార్డ్ గేటు వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా పోటీ చేస్తే, వైఎస్సార్‌సీపీ ఒంటరిగా బరిలోకి దిగిందని, ఆ ఎన్నికల్లో 650 హామీలతో టీడీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, వాటి అమలుకు నాది పూచీ అని పవన్‌కల్యాణ్ ప్రజలకు మాట ఇచ్చారని, కానీ..అధికారంలోకి వచ్చాక ఆ హామీల్లో పదిశాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. దీంతో ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతో మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచే మాయం చేశారని దుయ్యబట్టారు. వ్యవసాయ రుణాల మాఫీ చేయకుండా రైతులను, డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా మహిళలను, ఇంటికో ఉద్యోగం ఇస్తానని నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబును నమ్మవద్దన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటూ, విశాఖ ఎంపీ అభ్యర్థిగా తనను, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదారి ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మూడు జిల్లాల వైఎస్సార్‌టీయూసీ ఇంచార్జ్ కలిదిండి బద్రీనాథ్, భోగవిల్లి నాగభూషణం, మంత్రి రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



డాక్‌యార్డ్ గేటు వద్ద ప్రచారం చేస్తున్న బొత్స ఝాన్సీ

యాదవులకు అండగా ఉంటా

గోపాలపట్నం: యాదవులకు అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం కుమారి కల్యాణ మండపంలో యాదవ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు.మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదారి ఆనంద్ కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని, ఇలాంటి నాయకుడ్ని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి, గేదెల మురళీ కృష్ణ, ఉరుకూటి మహలక్ష్మి నాయుడు, శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, శంకర్, నమ్మి రమణ పాల్గొన్నారు.



మేయర్ హరివెంకట కుమారి, ఆదారి ఆనంద్ కుమార్‌ను సత్కరిస్తున్న యాదవ సంఘం పెద్దలు

ఓటు అమ్ముకోవద్దు



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కృష్ణ

మల్కాపురం : ఓటు ఓ ఆయుధం..ఐదేళ్ల మన భవిష్యత్తు. ఓటు అమ్ముకోవద్దు అంటూ పారిశ్రామిక ప్రాంతంలో ప్రకాష్‌నగర్‌కు చెందిన సామాజిక సేవా కార్యకర్త రాళ్లపేట కృష్ణ ప్రజలకు అవగాహన కల్పించారు. మల్కాపురంలో బ్యానర్లు, ప్లకార్డులతో ప్రచారం చేశారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తా

మల్కాపురం : పశ్చిమ పరిధిలోని నిరుద్యోగ యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉపాధి కల్పిస్తానని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ అన్నారు. పారిశ్రామిక ప్రాంత యువకులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదారి మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం గతంలో జాబ్ మేళా నిర్వహించానని, 2వేల మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నిరుద్యోగు యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎన్నికల పరిశీలికురాలు పీలా ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదారి ఆనంద్‌కుమార్

జోరుగా ఎన్నికల ప్రచారం



ఓటర్లకు కరపత్రాలను అందజేస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

మల్కాపురం : వార్డులో ప్రచారం హోరెత్తుతోంది. శుక్రవారం 58వ వార్డు పరిధి పలు ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్, జేసీఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. నెహ్రూనగర్, శాంతినగర్ ప్రాంతాల్లో 59వ వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణ ప్రచారంచేగా..60వ వార్డులో కార్పొరేటర్ పి.వి.సురేష్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు ఆదారి హరీష్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్, పాల్గొన్నారు. 61వ వార్డు మల్కాపురం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.అప్పారావు ప్రచారంలో పాల్గొన్నారు. వీరంతా పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి విజయం కోరుతూ ప్రచారంచేశారు.

ఆదారి విజయం కోరుతూ ప్రచారం

సింథియా : జీవీఎంసీ 62వ వార్డులో కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ విజయం కోరుతూ ప్రచారం చేశారు. ఎన్టీఆర్‌కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఆవిష్కర్తలుగా మారాలి

గోపాలపట్నం: విద్యార్థులు భవిష్యత్తు ఆవిష్కర్తలుగా మారాలని పూణె ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ మాజీ డైరెక్టర్ సురేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మానసి ఆడిటోరియంలో రెండో రోజు సైన్స్‌డే వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, ఆయన సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. శాస్త్రవేత్త, డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ వై.శ్రీనివాసరావు ,ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ఎస్ దాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ కటికాని విజేతలకు బహుమతులు అందించారు.

పెద్ద కాలువలో పడి వ్యక్తి మృతి

మల్కాపురం : పెద్ద కాలువలో పడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. 61వ వార్డు మల్కాపురం గొల్లవీధికి చెందిన కర్రి రాజు (42)కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. వెల్డింగ్ పనుల్లో నిష్ణాతుడు కావడంతో దుబాయ్ వెళ్లి వస్తుండేవాడు. కొంతకాలం క్రితం దుబాయ్ నుంచి వచ్చిన రాజు మరిడిమాంబ ఆలయానికి సమీపాన గల పెద్ద కాలువలో శుక్రవారం మధ్యాహ్నం విగతజీవిగా పడిఉన్నాడు. స్థానికులు చూసి కాలువనుంచి బయటకు తీశారు. అప్పటికే రాజు మృతి చెందినట్టు గమనించారు. మల్కాపురం పోలీసులకు, కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.మద్యం మత్తులో కాలువలో పడి మృతి చెంది ఉంటాడని స్థానికులు అనుమానిస్తున్నారు. మల్కాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.